సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,7 మే 2024



# చందుర్తిలో వైసిపి ఇంటింటా ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు,మేజర్‌న్యూస్** :గొల్లప్రోలు మండలం చందుర్తి గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకుడు గ్రామ ఉపసర్పంచ్ కోనేటి పెద్దకాపు ఆధ్వర్యంలో సోమవారం వైయస్సార్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు చందుర్తిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వైయస్సార్ పార్టీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత, కాకినాడ ఎంపీ అభ్యర్థి చాలామం శెట్టి సునీల్‌కు ఫ్యాన్ గుర్తుపై ముద్రించి అఖండ విజయాన్ని అందించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ నాయకుడు ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు మాట్లాడుతూ రాష్ట్ర పురోగతి చెందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవ్వాలి అలాగే నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా వంగా గీత విజయం సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల భీమరాజు, దొండపాడు ధర్మరాజు, కోనేటి లక్షబాబు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు యాళ్ల ప్రసాదు, కోనేటి దత్తుడు, తాడిపత్రి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారు





- ఏపిని అప్పుల ఊబిలో నెట్టింది వైసిపి
- చంద్రబాబు హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్‌ఒన్
- ఏపీ ప్రజలు వైసీపీని తిరస్కరించనున్నారు
- అభివృద్ధికి ఏకైక గ్యారెంటీ ఎన్డీఏ కూటమి
- దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమిదే అధికారం
- మూడు రాజధానుల పేరిట రాష్ట్రం లూటీ
- అభివృద్ధి నిల్-అవినీతిలో ఫుల్ స్పీడ్
- వికసిత ఆంధ్ర-వికసిత భారత్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో/ రాజమహేంద్రవరం :**

ఆంధ్రప్రదేశ్‌లో రానున్నది డబుల్ ఇంజన్ సర్కారేనని, అభివృద్ధికి ఏకైక గ్యారెంటీ ఎన్డీయే కూటమేనని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ యువత శక్తిని ప్రపంచమే గుర్తించిందన్నారు.ఈ ఎన్నికల్లో రెండు ప్రమాదాలు ఉన్నాయని ఒకటి కాంగ్రెస్ పార్టీ కాగా రెండవది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. మూడు రాజధానుల పేరిట ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేయాలనుకుందని, ఈ లోగా అర్థికంగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.
తూర్పుగోదావరి జిల్లారాజమండ్రిరూరల్‌పరిధిలోవేమగిరివద్ద నిర్వహించిన వికసిత ఆంధ్ర-వికసిత భారత్ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. నా ఆంధ్ర కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ మోడీ తెలుగులో ప్రసంగం ప్రారంభించి మే 13న కొత్త అభివృద్ధిని మీరు సాధించనున్నారని

- తరువాయి 2లో..







# చంద్రబాబు మోసగాడని పవన్‌కు ఎప్పుడో చెప్పా...

- చంద్రబాబుతో జతకట్టడమే పవన్ చేసిన తప్పిదం
- విద్యావంతురాలైన వంగా గీతను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- తెలుగు సాంస్కృతిక అకాడమీ చైర్మన్ లక్ష్మీపార్వతి



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** చంద్రబాబుమోసగాడనిపవన్‌కు అనేకసార్లు చెప్పానని,చంద్రబాబుతో జతకట్టడమే పవన్ చేసిన తప్పని, చంద్ర బాబు మోసగాడని పవన్ కళ్యాణ్‌కు అనేకసార్లు తాను చెప్పినట్లు తెలుగు సంస్కృతికఅకాడమీచైర్మన్‌లక్ష్మీపార్వతిఅన్నారు. పట్టణంలోని స్థానిక ఎస్ఆర్‌ఫంక్షన్‌హాల్‌లో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో పర్యటన చేస్తున్నానని అందులో భాగంగానే నేడు పిఠాపురం వచ్చానన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని వంగా గీత తనకి జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా చేసినప్పటి నుంచి ఆమెతో ప్రత్యేక పరిచయం, అనుబంధం ఉందన్నారు.పవన్ కళ్యాణ్‌ను చిరంజీవిత మ్ముడిగా,మంచి నటుడిగా అభిమానిస్తానని తెలిపారు.చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని లూటీ చేశారని,అవినీతిపరుడని, 14 సంవత్సరాలు పరిపాలించినా ప్రజలు గుర్తుంచుకోదగిన ఒక్కపథకాన్ని కూడా ప్రవేశపెట్టలేదని, అటువంటి వ్యక్తితో నువ్వు జతకట్ట వద్దని పవన్ కు అనేకసార్లు చెప్పాన్నారు. చంద్రబాబు నాయుడుతో పవన్ జతకట్టి తన పరువును తానే తీసుకుని అభిమానులు,ప్రజలదృష్టిలో చులకనాయ్యడన్నారు. చంద్రబాబు నాయుడు మోసం ఈరోజుతో మొదలైంది కాదని, ఎన్టీఆర్ పై చెప్పులు వేయించి, అవమానపరిచి, వెన్నుపోటు పొడిచి పార్టీని అష్టగతం చేసుకున్న నాటి నుండే ప్రారంభమైందన్నారు. ఉద్దానంసమస్యమీద చంద్రబాబు నాయుడుకి పవన్ లేఖ రాస్తేఒకడాక్టర్నుపంపించిచేతులు దులుపుకున్నాడన్నారు. ఉద్దానం బాధితులకు రక్షితమైన మంచినీరు అందించేందుకు జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టారని, రూ.700 కోట్ల రూపాయలతో డయాలసిస్ రీసెర్చ్ సెంటర్ నిర్మించి బాధితులకు జగన్ ప్రభుత్వం అండగా నిలిచారని, మీరు లేవనెత్తిన ఉద్దానంసమస్యనుజగన్ పరిష్కరిష్క రించడం వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా... అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు అర్థం చేసుకొని రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి అండగా నిలవాలని, పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిని గీతకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు గండేపల్లి బాబీ,మాకినీడీ శేషు కుమారి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పి జ్యోతి, మాజీ జడ్పిటిసి పిట్టా వెంకట మాధురి, రవణక్కపేట సర్పంచ్ కాజులూరు ప్రియ, కౌన్సిలర్ పెద్దపాటి రాజేష్, భూషణం, రాసంశెట్టి భవాని,కాజులూరి ప్రియ తదితరులు ఉన్నారు.

# కుట్ర రాజకీయాలకు జగన్ అడ్రస్

- పాత్రికేయుల సమావేశంలో కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కుట్ర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా రాష్ట్రంలో జగన్, కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి నిలిచారని తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి కాకినాడ ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం కాకినాడ టిడిపిజిల్లాపార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో కొండబాబు పాల్గొనిమాట్లాడారు.చంద్రబాబు సభలకు పెద్దయెత్తునప్రజలు తరలివస్తున్నారని, చంద్రబాబు మాట్లాడుతుంటే మహిళలు నుండి భారీ స్పందన వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై కొండబాబు తీవ్ర విమర్శలు చేశారు. కుట్ర రాజకీయాలు చేయాలంటే జగన్‌మోహన్‌రెడ్డి అని, కన్నవారిని కూడా చంపడానికి జగన్ వెనకాడడన్నారు. ఆయన చేసిన ప్రతి అవినీతి మీద పోరాటం చేస్తామన్నారు. పోర్టు స్థలాలను ఖబ్జా చేయటానికి ద్వారంపూడి ప్రయత్నం చేసాడని అడ్డుకున్నామన్నారు. 100 కోట్లతో రోడ్ వేస్తే అరకిలో మీటర్ రోడ్ వేయలేకపోయాడు ద్వారంపూడి అంటూ మండిపడ్డారు. మంత్రులు కూడా పనులు చేయాలేకపోయారన్నారు. 5 సంవత్సరాలు కాకినాడ నగరం కోసం, కాకినాడ ప్రజలు కోసం ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆలోచన చేయలేదన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టించారని, బియ్యం తీసుకోకపొతే ఆ బియ్యం మొత్తం ద్వారంపూడిదేనన్నారు. జయలక్ష్మి కో-ఆపరేటర్ బ్యాంకు బాధితులను నమ్మించి డబ్బులు కాజేసిన వ్యక్తి ద్వారంపూడి, సిబిసిఎన్ సి క్రైస్తవుల ఆస్తులను కొట్టేశారంటూ మండిపడ్డారు. ఇల్లులలో కూడా 650 కోట్లు కొట్టేశాడన్నారు. 1000 కోట్ల ఆరోపణలు ఎప్పుడో, ఇప్పుడు దానిమీద ద్వారంపూడి స్పందించారు, ఇప్పటి వరకు ఏం చేసాడు అంటూ ప్రశ్నించారు. నీ సొంతం కార్యాలయంలోనే పేకాట జరుగుతుందని పోలీసులే బాధపడుతున్నారన్నారు. ప్రజల కోసం తాను పని చేస్తుంటే తన మీద పిర్యాదు చేసాడంటూ కొండబాబు ద్వారంపూడిపై నిప్పులు చెరిగారు. కాకినాడ స్మార్ట్ సిటీ పేరు తెచ్చిన ఘనత మాదేనని కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అచ్చంపేట జంక్షన్ రింగ్ రోడ్ ఉప్పలంక వరకు రోడ్ వేసామని గుర్తు చేశారు. ఏటిఎంలలో దొంగ నోట్ల పెట్టించింది ఎవరు ప్రజలకు అందరికి తెలుసన్నారు. కాకినాడ ప్రజలకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాకినాడలో టిడ్కో ఇల్లు ఇచ్చామన్నారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి వచ్చాక కాకినాడలో ప్రజలకు కాకినాడలో ఇల్లులు కట్టించి ఇస్తామని తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి కాకినాడ ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు తెలిపారు.

# కొత్తపేటలో ఫ్యాన్ దూకుడు

**ప్రజాధారణతో జగ్గిరెడ్డికి విజయం..-సాయం కోసం తలుపు తడితే నేనున్నానని అండగా నిలిచే వ్యక్తిత్వం..**
**కరోనా మహమ్మరితో విలవిల్లాడిన బాధితులకు దగ్గరగా సేవలు..ఎకష్టకాలంలో ఆయన కృషి నేటి ప్రజాధారణ..**



**కొత్తపేట//ఆత్రేయపురం//రావులపాలెం//ఆలమూరు,మేజర్ న్యూస్:** కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గంలోఫ్యాన్‌దూకుడు పెంచింది. ప్రజాధారణతో జగ్గిరెడ్డి రోజురోజుకీ "వి" జయం చేరువఅవుతుంది.నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఆయనకు వస్తున్న విశేష స్పందన వర్ణనాతీతం. అడుగడుగునా మహిళల హారతులు పడుతూ..కార్యకర్తల కేరింతలు కొడుతూ ప్రచారంలో జగ్గిరెడ్డి బ్రహ్మరథం పడుతున్నారు.ఆయన చేసిన అభివృద్ధే మూడోసారి గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. నియోజక వర్గ పరిధిలోని 87 సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు చేరవేస్తూ.. అవినీతికి తావులేకుండా... నేనున్నానంటూ అందరివాడిలా నిలిచిన వ్యక్తి జగ్గిరెడ్డి. కరోనా కష్టకాలంలో అండగా...ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ బారిన పడిన భాధితులకు జగ్గిరెడ్డి అండగా నిలిచారు.తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజా క్షేమం కోసం పరితపించిన వ్యక్తి గా ప్రత్యక గుర్తింపు తెచ్చుకున్నారు. స్వంత ఖర్చులతో అంబులెన్స్,హెల్ప్ సెంటర్ ని ఏర్పాటు చేసి సేవలందించారు.నియోజకవర్గంలో ఆక్సిజన్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న జగ్గిరెడ్డి హుటాహుటిన ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా బాధితులకు సరిపోయే విధంగా ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజా సేవకుడు గా నిలిచారు. ప్రతిపక్షాల నాయకులు ప్రాణ భయంతో ఇంట్లో ఉంటే ప్రజా క్షేమమే లక్ష్యంగా గ్రామగ్రామనా తిరుగుతూ శానిటేషన్ చేయించారు. కరోనా కష్టకాలంలో ఆయన కృషే నేడు జగ్గిరెడ్డికి ప్రజాధారణ లభిస్తుంది.జగ్గిరెడ్డి హయాంలో వాడపల్లికి గుర్తింపు...జగ్గిరెడ్డి ఎమ్మెల్యే గా పనిచేసిన దశాబ్దాల కాలంలో వాడపల్లి లో వేంచేసి కొనసీమ తిరుపతిగా బాసిల్లిన వెంకటేశ్వర స్వామి గుడికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆయన కృషితో మౌలిక వసతులు మెరుగు చేస్తూ సౌకర్యాలను కల్పించారు.ఎన్నడూ చూడని విధంగా దేవస్థానానికి అభివృద్ధి కి కృషి చేసి ప్రత్యేక నిధులు సమకూర్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగు..గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగు పరచి అభివృద్ధి చేశారు.ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణాలు,డ్రైనేజి,వాటర్ ప్లాంట్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.నిజమైన సేవకుడిగా గ్రామాల్లో పనిచేశారు..





## ఫారం-12/12డి సమర్పించకపోయినా... పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

### - ఆర్వో వెంకటరావు సూచన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదై పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12/12డి సమర్పించని ఎన్నికల సిబ్బంది కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునని రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఈ నెల 7,8 తేదీలలో స్థానిక శారదాదేవి ఆలయం సమీపంలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ లో ఈ సదుపాయం ఉందన్నారు. ఆయా తేదీలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫెసిలిటేషన్ సెంటర్ పనిచేస్తుందని, ఈ అవకాశాన్ని ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఈనెల 17వ తేదీన కాకినాడ బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఈనెల 17వ తేదీన కాకినాడ బార్ అసోసియేషన్ కు ఎన్నికల నిర్వహిస్తామని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన కాకినాడ బార్ అసోసియేషన్ లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. 8, 9 తేదీల్లో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, పదవ తేదీన పరిశీలన 11వ తేదీన ఉపసంహరణకు గడువుగా ప్రకటించారు. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారు. 17వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు సాయంత్రం ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు న్యాయవాదులందరూ సహకరించాలని చంద్రశేఖర్ కోరారు.

# ఐక్యూఏసి కార్యక్రమాలపై విసి సమీక్ష



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసి) డైరెక్టరేట్‌కు సంబంధించిన కార్యక్రమాల గురించి ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్‌లు పాల్గొనగా ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ.ఎన్.బాలాజీ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు న్యాక్ మార్గదర్శకాలను అనుసరించి రెగ్యులర్ ప్రాతిపదికన ఐక్యూఏసి సమావేశాలను నిర్వహించి యూనివర్శిటీలో చేపట్టిన నాణ్యతాపరమైన కార్యక్రమాలు, రానున్న రోజులలో చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. యూనివర్శిటీలో నూతనంగా మొదలుపెట్టిన ఎగ్జిక్యూటివ్ పిహెచ్‌డి గురించి ఉపకులపతి అధికారులకు వివరించారు. ఇందులో భాగంగా పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, పరిశోధనాభివృద్ధి సంస్థ, ప్రభుత్వాధికారులకు పార్ట్‌టైమ్ పిహెచ్‌డి చేయడానికి గల అవకాశాలను విశదీకరించారు. పరిశోధన మరియు పిహెచ్‌డి చేయాలని ఆసక్తి గల వారికి జెఎన్‌టియుకె అందించే ఎగ్జిక్యూటివ్ పిహెచ్‌డి ఆశయసాధనకుఉపయోగపడుతుందన్నారు. యూనివర్శిటీ లోని అధ్యాపకులను పరిశోధనా ప్రాజెక్టులలో ప్రోత్సహించడానికి జెఎన్‌టియుకె ద్వారా పరిశోధనా నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా విద్యార్థుల పరిశోధనా ప్రాజెక్టులకు అధ్యాపకులు మరింత తోడ్పాటునందించగలరన్నారు. ఈ ఏడాది అన్ని విభాగాలలో ఎంపిక చేసిన అధ్యాపకులకు పరిశోధనా నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు

అదేవిధంగాఇన్నోవేషన్‌ఫెయిర్స్‌ద్వారాఅధ్యాపకులు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయవచ్చునో వివరించారు. విద్యా విధానంలో నాణ్యతా ప్రమాణాలను పెంచడానికి చేసిన సెమినార్లు, వర్క్‌షాప్‌లు, అధ్యాపకుల శిక్షణా, నైపుణ్య పెంపుదల కార్యక్రమాల గురించి సమీక్షించారు. భవిష్యత్తులో నిర్వహించాల్సిన సెమినార్లు, వర్క్‌షాప్‌లు, స్టూడెంట్ & ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ గురించి తెలుసుకుని గత మూడు సంవత్సరాలకు సంబంధించిన పరిశోధన, పరిశోధనా పత్రాలు, ఆవిష్కరణల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.కె.పద్మరాజు ఆన్‌లైన్‌లో పాల్గొని భవిష్యత్తులో యూనివర్శిటీ నాణ్యతా ప్రణాళికల గురించి చర్చించి, పేటెంట్స్ అప్లికేషన్ ల్యాబ్ అభివృద్ధి, మల్టీడిసిప్లినరీ, ఇంటర్ డిసిప్లినరీ ప్రోగ్రామ్స్ అభివృద్ధి, పరిశోధనలలో నాణ్యత, కొత్త ప్రాజెక్టుల రూపకల్పన, విదేశీ విద్యార్థులకు అడ్మిషన్‌లు, గ్రంథాలయ అభివృద్ధి, సోలార్ పవర్ అభివృద్ధి, గ్రీనరీ అభివృద్ధి, విదేశీ విద్యాసంస్థలతో నూతన ఎంఓయులు చేపట్టాలన్నారు. ఇటీవల అమెజాన్ సంస్థ ఇద్దరు విద్యార్థినులను అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఎంపిక చేసి రూ.2లక్షల స్కాలర్‌షిప్స్, ల్యాప్‌టాప్, పెయిడ్ ఇంటర్న్‌షిప్స్ అందించడం పట్ల రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ అధికారులకు అభినందనలు తెలియజేశారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో కోడింగ్ క్లబ్‌ను ప్రారంభించామని, కళాశాలలోని పలువురు విద్యార్థులు రూ.35లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు పొందడం ఆనందించదగిన విషయమన్నారు.

ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ లక్ష్యాలు, విజన్, ఐక్యూఏసి యొక్క మిషన్ గురించి ప్రొ.ఎన్.బాలాజీ వివరించారు. యూనివర్శిటీకి గత ఏడాది న్యాక్ ఏ+ గుర్తింపు రావడానికి కృషి చేసిన అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఐక్యూఏసి డైరెక్టరేట్, విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్, గ్రీన్ & ఎనర్జీ ఐఎస్ఓ సర్టిఫికేషన్ పొందేందుకు చేసిన కృషిని వివరించారు. విద్యార్థుల నుండి సేకరించిన అభిప్రాయాలను ఆధారంగాచేసుకునిసిలబస్‌లో మార్పు చేర్పులు చేయాల్సిన ఆవశ్యకత గురించి చర్చించారు. పారిశ్రామిక, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా సిలబస్‌లో చేసిన మార్పులనుతెలియజేశారు. ఈకార్యక్రమంలోఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వర రావు, ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ. పి.సుబ్బారావు, ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ. ఏ.గోపాలకృష్ణ, ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ. బి.టి.కృష్ణ, యుసిఇఎన్ ప్రిన్సిపాల్ ప్రొ. సిహెచ్.శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ కాకినాడ నుండి బాదం బాలకృష్ణ, ఇంజనీర్ గట్టి సత్యనారాయణ, రిలయన్స్ నుండి వి.గోపాలరాజు, ఎన్‌ఎఫ్‌సిఎల్ నుండి ఐవిఎస్‌ఎన్.రాజు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.ఆర్.మధు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనింగ్ ప్రక్రియ పరిశీలించిన అబ్జర్వర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈవీఎంలలో బ్యాలెట్, అభ్యర్థుల గుర్తులను నిక్షిప్తం చేసే కమిషనింగ్ ప్రక్రియ రెండవ రోజైన సోమవారం కూడా కొనసాగింది. కాకినాడ పార్లమెంట్‌కు సంబంధించి స్థానిక మెక్లారిన్ స్కూల్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఈ ప్రక్రియ కొనసాగించారు.

పోటీచేసే అభ్యర్థులు/ఏజెంట్ల సమక్షంలో కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల సాదారణ పరిశీలకులు ఎస్.గణేష్ అక్కడకు వచ్చి కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని, చేసిన ఏర్పాట్లను అబ్జర్వర్‌కు వివరించారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of pole.

**FORMAT –C1**

(For Candidate to publish in newspapers, TV)

***Declaration about criminal cases:***

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **DATLA SUBBA RAJU**
S/O. VENKATA SATYA NARAYAN RAJU,
D.NO. 2-139/1, MURAMALLA VILLAGE,
I POLAVARAM MANDAL .

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent Candidate should write "Independent" here)

Name of Election : **General Elections of AP Legislative Assembly of 2024**

*Name Constituency : **No:43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY.**

I **DATLA SUBBA RAJU** (NAME of CANDIDATE), A CANDIDATE for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

| SL No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM COURT MUMMIDIVARAM | Cr. No.65/2011 I.Polavaram PS | PENDING | U/S 342, 143, 353, R/W 341PC CAUSING INCONVENIENCE TO PUBLIC BY CONDUCTING RASTA ROKO ON HIGHWAY AND CAUSED INCONVENI ENCE TO Public Servant WHILE DISLHARGING THAIR LAWFUL Duties. |
| 2 | JFCM COURT MUMMIDIVARAM | Cr. No.11/2023 I.Polavaram PS | PENDING | Sec.3 and 4 of Ap GAMING ACT FOUND IN COMMON GAMING HOUSE |

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

| SL No | NAME OF COURT & DATE(S) OF ORDERS) | DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED | MAXIMUM INPOSED | PUNISHMENT |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**Format C-2**

(For Political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of Candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **TELUGUDESAM PARTY**

Name of Election : **GENARAL ELECTION 2024, No.43 Mummidivaram Assembly Constituency**

Name of State/ UT : **ANDHRAPRADESH**

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No | NAME OF Constituency | NAME OF Candidate | (A) Pending criminal cases | | B) Details about cases Of conviction for criminal offences | | |
| | | | Name of Court, Case No. & Satatus of the case (s) | Sections of the Acts concerned & brief Description of Offence (s) | Name of the Court & date (s) of order (s) | description of offence (s) & Punishment Imposed. | Maximum punishment imposed |
| 1) | MUMMIDIVARAM | Datla Subbaraju | Judicial First Class Magistrate Court Mummidivaram Cr.No. 65/2011 Pending | U/S 143, 342, 353, R/W 34, IPC, with a common intension causing hindrance to public servent while discharging his lawful duties | NIL | NIL | NIL |
| 2) | MUMMIDIVARAM | Datla Subbaraju | Judicial First Class Magistrate Court Mummidivaram Cr. No. 11/2023 pending | U/S 3 & 4 of AP Gaming Act (Found in Common Gaming House) | NIL | NIL | NIL |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

# ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారు

1పేజి తరువాయి

తెలిపారు.రాష్ట్రంలోడబల్‌ఇంజన్‌సర్కారురానుందన్నా రు. దేశవ్యాప్తంగా విధానసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాలన్నింటిలో ఎన్డీఏ కూటమి గెలుపొందనుందన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం నిల్ అవినీతిలో ఫుల్ స్పీడ్‌గా ఉందన్నారు. వైసిపి రాష్ట్ర అభివృద్ధిని పట్టాలు తప్పించిందని, ఈ ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహించే దుస్థితికి దిగిందన్నారు. వైసిపి నుండి అభివృద్ధిని ఆశించటం వృధా, ఏపీ ప్రజలు వైసీపీని తిరస్కరించనున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి తిరోగమన పట్టిందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్దిలో టాప్‌లో ఉందన్నారు. వైసిపి రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు. అభివృద్ధికి ఏకైక గ్యారెంటీ ఎన్డీఏ కూటమేనని స్పష్టం చేశారు. వైకాపాకు ఐదేళ్ల అవకాశం ఇచ్చిన రాష్ట్ర అభివృద్ధి వెనక్కి వెళ్లిందని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను భారీ అప్పుల్లో కూరుకుపోయేలా చేసిందన్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిని దగ్గుపాటి పురందరేశ్వరి, నరసాపురం ఎంపీ అభ్యర్థి శ్రీనివాస వర్మ, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ మాధుర్ లతోపాటు అసెంబ్లీకి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరికీ గెలిపించాలని ప్రధాని మోదీ కోరారు.

**ఎస్.బి. రాజేశ్వరరావు (బాబి)**
**స్టాఫ్ ఫోటోగ్రాఫర్**











సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం
7 మే 2024



## ఓటర్లకు ఎన్నికల సంఘం వారి ఓటరు గైడ్స్ పంపిణీ చేయండి - ఎంపిడిఓ



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం వారు ఓటర్లకు సమగ్ర సమాచారంతో తెలుగులో ముద్రించిన ఓటరు గైడులు అల్లవరం మండలంలోని ఓటర్స్ అందరికీ పంపిణీ చేయు నిమిత్తం సోమవారం ఆర్డీఓ కార్యాలయం నుండి తీసుకు వచ్చి మండలంలోని బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం వ్యయ ప్రయాసలకు ఓర్చి తెలుగులో ముద్రించి ఉచితంగా అందిస్తున్న ఓటర్ గైడ్ అందరూ బిఎల్ఓలు వారి పరిధిలోని ఓటర్లకు త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఓటరుకు అవసరం అయ్యే సమస్త సమాచారం ఈ గైడ్‌లో ఉన్నందున మండలంలో గల ఓటర్లు ఈ గైడ్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లా ఎన్నికలఅధికారి,కలెక్టర్ జే.నివాస్ సోమవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న పోలింగ్‌ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు, ఓటింగ్‌కు హాజరైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఇతర జిల్లాలలో ఓటుహక్కు కలిగి ఇక్కడ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులుఈనెల 7,8 తేదీలలోపోస్టల్‌బ్యాలెట్ వినియోగించు కోనున్నందున వీరికి సంబంధించిన ఏర్పాట్లను కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పలువురు ఎన్నికల అధికారులు కూడా ఉన్నారు.

## సాయిధర్మతేజ్ పై దాడితో గొల్లప్రోలులో ఉద్రిక్త పరిస్థితులు

**- గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో వైసిపి,టిడిపి ఫిర్యాదులు**





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** పవన్ కళ్యాణ్ గెలుపుకు ప్రచారం నిర్వహిస్తున్న ప్రముఖ సినీ హీరో సాయిధర్మతేజ్‌పై దాడి సంఘటన పురస్కరించుకుని గడచిన రెండు రోజులుగా గొల్లప్రోలులోఉద్రిక్తతపరిస్థితులు ఏర్పడ్డాయి.
ఈ దాడికి కారణమైన ఇరువురు వైసిపి కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ అసలు నిందితులను పోలీసులు వదిలిపెట్టారంటూ మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఆందోళన బాట పట్టాయి.
వివరాలు పరిశీలిస్తే... గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి జనసేన పార్టీకి మద్దతుగా సినీ నటుడు ధర్మతేజ రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని వైసీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడుతూ ధర్మ తేజ పై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సాయిధర్మ తేజకు తృటిలో ప్రమాదం తప్పినప్పటికీ ఆయన పక్కనే ఉన్న జనసేన అభిమాని శ్రీధర్ కంటికి రాయి దెబ్బ తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. ఈ ఘటంతో ఒక్కసారిగా తాటిపర్తి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో విషయం తెలుసుకున్న గొల్లప్రోలు పోలీసులు తాటిపర్తి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ సాధ్యపడలేదు. పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు జనసేన, టిడిపి కార్యకర్తలపై రాళ్లు విసిరారు. అంతకుముందు తాటిపర్తి నుండి చిన్న జగ్గంపేట వెళుతున్న సమయంలో కూడా వైసీపీ కార్యకర్తలు బాణాసంచా బాంబులు వేస్తూ హల్చల్ చేసినా జనసేన కార్యకర్తలను నియంత్రించిన పోలీసులు వైసీపీ వారిని వదిలేశారని వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోకపోతే కొలప్రోలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిక జారీ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం తెల్లవారుజామున వైసీపీ నాయకుడు, తాటిపర్తి ఉప సర్పంచ్ దాసం వెంకటేష్ ను అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో వైసీపీ శ్రేణులు తమ నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేశారంటూ గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ముట్టడించారు. దీంతో అదుపు తప్పే పరిస్థితులు ఏర్పడ్డాయి. చేసేదేమీ లేక పోలీసులకు ఉప సర్పంచ్ ను విడిచి పెట్టారు. కాగా పోలీసులు మాత్రం అసలు నిందితులను వదిలేసి నామమాత్రంగా ఇరువురి పై కేసు నమోదు చేయడంపై టిడిపి వర్గాలు భగ్గుమన్నాయి. మాజీ జెడ్పిటిసి మడికి సన్యాసిరావు ఆధ్వర్యంలో తాటిపర్తి గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో కార్యకర్తలు గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ కు చేరుకొని సాయిధర్మతేజ్ పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ట్రైనీ డీఎస్పీకి మరో ఫిర్యాదు చేశారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు ఖాయం కావడంతో వైసీపీ శ్రేణులు ఓర్వలేక ఉద్దేశపూర్వకంగా జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నాయని మాజీ జెడ్పిటిసి ఆరోపించారు. వైసిపి ఆగడాలను, గుండాయిజాన్ని నిరోధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ట్రైనీ డీఎస్పీ ని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 13 వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జనరల్ ఎన్నికల పరిశీలకులు కె.వివేక్ నందన్ పేర్కొన్నారు. రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో హెలిప్యాడ్ ల్యాండింగ్ ప్రాంతాన్ని, స్ట్రాంగ్ రూమును, పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్న రూములను, ఎన్నికలకు సంబంధించిన ప్రొసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ ఏవిధంగా నిర్వహించుచున్నది ఎన్నికల పరిశీలకులు వివేక్ నందన్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ముందుగా హెలిప్యాడ్ ల్యాండింగ్ ప్రాంతాన్ని వాహనాలు పార్కింగ్ ప్రాంతం ఏవిధంగా ఏర్పాటు చేసింది రిటర్నింగ్ అధికారి ఎన్నికల జనరల్ పరిశీలకులను వివరించడం జరిగింది. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ గురుకుల బాలికల జూనియర్ కాలేజీలో అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరు వేరు స్ట్రాంగ్ రూములను అదేవిధంగా పార్లమెంటుకు అసెంబ్లీకి వేరు వేరు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి ఎన్నికల జనరల్ పరిశీలకులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎన్నికల విధులకు నియమించిన అధికారులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఏవిధంగా ఓటు హక్కు వినియోగించుకున్నది కొంతమంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను పరిశీలకులు అడిగి తెలుసుకుని ఎన్ని రూములలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసింది ఎంతమంది సిబ్బందిని నియమించినది అదేవిధంగా ఈ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ కొరకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నది పరిశీలకులు ఆరా తీశారు. ఈ నియోజకవర్గంలో 4 వేల 457 మంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ ఎన్నికల పరిశీలకులను వివరించడం జరిగింది. గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఫీలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాల రూములను పరిశీలకులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ పరిశీలకులు కె. వివేక్ నందన్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన శిక్షణ పూర్తిస్థాయిలో నేర్చుకొని పూర్తిగా అవగాహనతో ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికల అధికారులకు సిబ్బందికి వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేయడం జరుగుతుందని ఈ వాట్సాప్ గ్రూపులో ఎన్నికలకు సంబంధించిన వివరాలన్నీ పొందుపరచడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సాధారణ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని అధికారులు సిబ్బంది చాలా జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఎన్నికలకు సంబంధించిన అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఎన్నికలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలు, 59 మంది సెక్టార్ అధికారులను, 73 మంది రూట్ అధికారులకు నియమించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ ఎన్నికల పరిశీలకులకు వివరించడం జరిగింది. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఏర్పాట్లపై ఎన్నికల జనరల్ పరిశీలకులు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు ఏవి రమణ, సత్యనారాయణ, నాగరాజు, జ్యోతి కృష్ణ, డిప్యూటీ తాసిల్దారులు బి.రాజు, ఎ. సత్యనారాయణ, స్వామి, బాలాజీ, శ్రీధర్, శివ, విశ్వనాథ్, సరిత, వీరభద్రరావు, ఎన్.వి. సత్యనారాయణ, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కావాలి

**- మువ్వ శ్రీనివాస్**





**ఎటపాక, మేజర్ న్యూస్ :** రౌడీ పాలన నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విముక్తి కావాలి అని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తునికి చెరువు గ్రామంలో, రాయణ పేట పంచాయతీ పరిధిలో గల కొండిపల్లి, ఎర్ర బోరు గ్రామాల్లో కూటమి అభ్యర్థులు అయిన అరకు ఎం పి బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షకిస్తూ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీ పాలన కొనసాగుతుంది అని, ఒక ఛాన్స్ అని చెప్పి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయి, కనీసం రోడ్లపై ఒక తట్ట మట్టి కూడా పోయలేదు అని, రాష్ట్రంలో అరాచకాలు, అన్యాయాలు తప్పా అభివృద్ధి లేదు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే వ్యక్తులకు తప్పా అన్యాయాలు చేసే వ్యక్తులకు ఓట్లు వెయ్యరు అని ఆయన అన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటీసి గోడేటి రవి కుమార్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పూనెం రామారావు, పూనెం రాంబాబు, గుండి సత్తిబాబు, సోయం ధర్మరాజు, అనుగోజ్ మురళి, పెద్దినేని వెంకటేశ్వర్లు, తుర్రం సూర్యం, ఊకె ముత్తయ్య, సోయం సుకురామ్,రాసాబండి ముత్యాలు, పూనెం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పార్లమెంటు కూటమి అభ్యర్థిని గెలిపించండి

**- జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ పార్లమెంటు కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) తెలిపారు. ఆదివారం రాత్రి ఆయన పెద్దాపురంలోని స్థానిక జనసేన కార్యాలయం నందు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఎంపి అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపిస్తే కాకినాడ పార్లమెంటుతో పాటు పార్లమెంటు పరిధిలో గల 7 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, తెలిపారు. కాకినాడ పార్లమెంటు అభ్యర్థి పేరున పోలి ఉన్నవారు గాజుగ్లాస్‌ను పోలి ఉన్న గుర్తు చూసి ఓటర్లు గందరగోళానికి గురి కాకుండా కూటమి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ బ్యాలెట్ నెం.9 అని కావున ఓటర్లు ఆందోళనకు గురి కాకుండా 9వ నెంబరులో ఉన్న కూటమి అభ్యర్థి తంగెళ్ళ శ్రీనివాస్‌కు ఓటువేయాలని ఆయన కోరారు. పెద్దాపురం నియోజకవర్గంలో కూటమి పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకుల సమన్వయంతో ఎంతో ఉత్సాహంగా కొనసాగుతుందని దీనిలో భాగంగానే ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వాని ఆశీర్వదించి, ఓటు వేయాలని అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. గత నెల రోజులుగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలో అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులకు ప్రచారం చేస్తున్న సమయంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని, దానికి కారణం ప్రభుత్వం మీద వ్యతిరేకతే అని ఆయన తెలిపారు. స్థానిక వైసిపి అభ్యర్థిపై కూడా ఆయన విమర్శలు చేశారు. వైసిపి పాలనలో ఏ వర్గానికి కూడా సుఖం లేకుండా పోయిందని, పెద్దాపురం నియోజకవర్గంలో రాజప్ప హయాంలో చేసిన అభివృద్ధి తప్పితే వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదని, అలాగే సంక్షేమ పథకాలు అందరికి అందలేదని, ఆయన వైసిపి ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణాధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, సరోజ వాసు, వాసిరెడ్డి నాగబాబు, జనసేన నాయకులు జి.రాజేష్, నల్లా శ్రీధర్, ఆర్.డి.ఎస్.ప్రసాద్, ఓబిలిశెట్టి గునేశ్వరరావు, పెన్నాడ అన్నవరం, బర్రే నూకరాజు (గురుస్వామి), శాఖా సత్యనారాయణమూర్తి, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిని ఆశీర్వదించి గెలిపించాలి -రాజప్ప



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ని ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ తెలుగుదేశంజనసేన బిజెపి కూటమిని ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూసామర్లకోటమండలం పవర గ్రామంలో సోమవారం పెద్దాపురం శాసనసభ్యులు కూటమీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలో పేదలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **VASAMSETTI SUBASH, S/o Satyam, D.No.32-7-2, Lalitha Nagar, Ramachandrapuram (T) & (M), Dr.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT -533255**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **42-RAMACHANDRAPURAM**

**I, VASAMSETTI SUBASH** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S.No. | Name of the Court | Case No. & Date | Status of Case(s) | Section of the Acts Covered & Brief description of Offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | C.R. No. 65/2019 C.C.No. Not Known | Closed | U/s-110(e) keeping habitual criminal under control when there is possibility of repetition. |
| 2 | II AJFCM, Amalapuram | Cr.No.138/2022 C.C.No. Not Known | Pending | u/s 307, 143, 144, 147, 148, 151, 152, 332, 336.. 427, 188, 353 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder unlawful assembly and others. |
| 3 | II AJFCM, Amalapuram | Cr.No.139/2022 C.C.No. Not Known | Pending | u/s 307, 143, 144, 147, 148, 151, 152,332, 336, 427, 188, 353, 324, 435 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder unlawful assembly and others. |
| 4 | II AJFCM, Amalapuram | Cr.No.140/2022 C.C.No. Not Known | Pending | u/s 341, 143, 144, 147, 148, 151, 336, 435, 186 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Wrongful restraint, unlawful assembly and others. |
| 5 | II AJFCM, Amalapuram | Cr.No.141/2022 C.C.No. Not Known | Pending | u/s 307,143, 144, 1417, 148, 452, 436, 435, 188 r/w 149 IPC and Ser: 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder, unlawful assembly and others. |
| 6 | PDM AJFCM, Amalapuram | Cr.No.126/2022 C.C.No. 1651/22 | Pending | U/s 143, 144, 147, 148, 151, 152, 155, 452, 436, 353, 332, 427, 188, 307, 120-8, 109 R/W 149 IPC, 364 OF PDPP ACT, SEC 3(2)(V), 3(2)(VA) OF SC ST POA Act, amended AS 1 OF 2016 and 128/2022 U/S 436, 143, 144, 147,148, 188, 353, 452, 151, r/W 149 IPC & SEC. 32 of AP Police Act of Amalapuram Taluq PS Unlawful assembly and others |
| 7 | PDM AJFCM, Amalapuram | Cr.No.127/2022 C.C.No. 1652/ 2022 | Pending | U/s 143, 144, 147, 148, 188, 452, 151,436, 307 109, 120(B) R/W 149 IPC AND SEC 32 AP POLICE ACT AND SEC 3(2)(V), 3(2)(VA) of SC ST POA Act, amended AS 1 OF 2016 of Amalapuram Taluq PS. Unlawful assembly and others |
| 8 | PDM AJFCM, Amalapuram | Cr.No.38/2017 C.C.No.541/ 2018 | Pending | U/s 324,r/w.34 IPC Voluntarily causing hurt and others |
| 9 | AJFCM, Amalapuram | Cr.No.132/2015 C.C.No. Not Known | Pending | U/s 384,r/w.511 IPC&U/s 170,420, r/ w.34 IPC, & section 2(i) of prevention of Insult to National Honour Act1971,& section.177/9,of MV Act, Extortion and others |
| 10 | AJFCM, Amalapuram | Cr.No.49/2015 C.C.No. Not Known | Pending | U/s 341, 353,56,r/w.149 IPC, 114,115, r/ w 109 IPC Wrongful restraint and others |
| 11 | AJFCM, Amalapuram | Cr.No.9/2010 C.C.No. Not Known | Closed | U/s 353,506,290 r/w 34 IPC, Amalapuram town PS Assault against public servant |
| 12 | AJFCM, Amalapuram | Cr.No.45/2015 C.C.No.12/2018 | Closed | U/s 341,506 (II) r/w 149 IPC Wrongful restraint and others |
| 13 | AJFCM, Amalapuram | Cr.No.46/2015 C.C.No. Not Known | Closed | U/s 309 IPC Attempt to commit suicide |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.No. | Name of the Court & Date(s) of Order(s) | Description of Offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/-VASAMSETTI SUBASH**
**TELUGU DESAM PARTY**
**42-RAMACHANDRAPURAM**

## మూడవ రోజు కొనసాగిన పోస్టల్ బ్యాలెట్



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గం (39)కు సంబంధించి 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా స్థానిక లూథరన్ హైస్కూల్‌లో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌ను 524 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని ఆర్వో కార్యాలయం ఒక ప్రకటనలో భాగంగా తెలిపింది. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరును ఆర్వో జె.సీతారామారావు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఆర్వోలు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి సమ్మర్ క్యాంప్ ప్రారంభం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో జూన్ 9 వరకు జరిగే సమ్మర్ క్యాంప్ మంగళవారం ఉదయం 9 గంటలకు యాసలపు సూర్యారావు భవనంలో ప్రారంభమవుతుందని పిసిసి గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ సమ్మర్ క్యాంప్‌ను వరుసగా మూడవ ఏడాది నిర్వహిస్తున్నామని, ఉదయం కరాటే క్లాస్‌లు, డ్రాయింగ్, మార్షల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్స్ ప్రయోగాలు వంటి అంశాలలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కావున ఈ సమ్మర్ క్యాంప్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# ఎన్నికల అధికారులు,సిబ్బందికి ప్రత్యేక యాప్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి పి డి యం యస్ యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ స్కూల్లో ఎన్నికలకు సంబంధించిన ప్రొసీడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు, సెక్టార్ అధికారులకు, రూట్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను రిటర్నింగ్ అధికారి పరిశీలించి సూచనలు అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలకు 59 మంది సెక్టార్ అధికారులను, 73 మంది రూట్ అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలు నిర్వహించు అధికారులకు,సిబ్బందికి పి డి యం యస్ యాప్ ఏర్పాటుచేసి ఎన్నికలకు సంబంధించిన వివరాలని పోలింగ్ రోజున ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అదేవిధంగా ఎన్నికలు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి ఒక గ్రూపు ఏర్పాటు చేసి ఆ గ్రూపులో ఎన్నికలకు సంబంధించిన వివరాలని ఎప్పటికప్పుడు పొందుపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీన ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటుచేసి ఏడు గంటల నుండి ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా ఈ రిసెప్షన్ సెంటర్ నుండి ఎన్నికలకు



సంబంధించిన అధికారులకు సిబ్బందికి ఎన్నికల సామాగ్రి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని తీసుకొని వెళ్లి, తిరిగి అప్పగించేంత వరకు పిఓలు, ఏపీఓలదే బాధ్యతని ఆయన అన్నారు. ఈ 399 పోలింగ్ కేంద్రాలలో 118 పోలింగ్ కేంద్రాలలో సిగ్నల్ సరిగా ఉండని కారణంగా ఎప్పటికప్పుడు పోలింగ్ వివరాలు తెలిపే విధంగా రన్నర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వై రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు,పాతకోట రెండు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మెటీరియల్ 13వ తారీకు ఎన్నికల అనంతరం రంపచోడవరం తీసుకువచ్చే విధంగాఎలిప్యాడ్ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈనెల 13వ తేదీ ఉదయం7గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున ఉదయాన్నే మాక్ పోల్ నిర్వహించాలని ఆయన అన్నారు.12వ తారీకున రిసెప్షన్ సెంటర్ నుండి ఒక్కొక్క బస్సులో ఐదు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారులకు వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈనెల 12వ తారీకున రిసెప్షన్ సెంటర్ నుండి తీసుకున్న మెటీరియల్ అంతా ముందుగా చెక్ చేసుకుని అనంతరం మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఏ ప్లేస్ లో ఎవరు కూర్చోవాలో అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన పారాలన్నీ పూర్తిగా అవగాహన చేసుకుని వివిధ రకాలైన ఫారములు నింపాలని అదేవిధంగా వివి ప్యాడ్‌లో పోలింగ్ కేంద్రాలలో సూర్య రశ్మికి ఎదురుగా ఎట్టి పరిస్థితుల్లో ఉంచరాదని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలు చాలా జాగ్రత్తగా నిర్వహించాలని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన అధికారులను సిబ్బందిని రిటర్నింగ్ అధికారి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు ఏవి రమణ, జ్యోతి కృష్ణ,సత్యనారాయణ, చలపతిరావు, నజీముల్లా, డిప్యూటీ తాసిల్దారులు బి.రాజు, శివ, శ్రీధర్,స్వామి, ఏ.సత్యనారాయణ, విశ్వనాథ్, సరిత,బాలాజీ,రవీంద్రబాబు, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల సిబ్బంది అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపికి ఓటు వేస్తే ప్రతి ఇంటికి మేలు

**– పెద్దాపురం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపికి ఓటు వేస్తే ప్రతి ఇంటికి మేలు జరుగుతుందని పెద్దాపురం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. సోమవారం సామర్లకోట పట్టణ పరిధి 18, 19, 21 వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో దొరబాబు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి స్థానికుడినైనా తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సంక్షేమం అభివృద్ధిని ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారనన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## చంద్రబాబు మోసగాడని పవన్‌కు ఎప్పుడో చెప్పా...

**– చంద్రబాబుతో జతకట్టడమే పవన్ చేసిన తప్పిదం**
**– విద్యావంతురాలైన వంగా గీతను అత్యధిక మెజారిటీతో గెలిపించండి**
**– తెలుగు సాంస్కృతిక అకాడమీ చైర్మన్ లక్ష్మీపార్వతి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** చంద్రబాబు మోసగాడని పవన్ కు అనేకసార్లు చెప్పానని, చంద్రబాబుతో జతకట్టడమే పవన్ చేసిన తప్పని, చంద్రబాబు మోసగాడని పవన్ కళ్యాణ్ కు అనేకసార్లు తాను చెప్పినట్లు తెలుగు సంస్కృతిక అకాడమీ చైర్మన్ లక్ష్మీపార్వతి అన్నారు. పట్టణంలోని స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో పర్యటన చేస్తున్నానని అందులో భాగంగానే నేడు పిఠాపురం వచ్చానన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని వంగా గీత తనకి జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా చేసినప్పటి నుంచి ఆమెతో ప్రత్యేక పరిచయం, అనుబంధం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ను చిరంజీవి తమ్ముడిగా, మంచి నటుడిగా అభిమానిస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని లూటీ చేశారని, అవినీతిపరుడని, 14 సంవత్సరాలు పరిపాలించినా ప్రజలు గుర్తుంచుకోదగిన ఒక్క పథకాన్ని కూడా ప్రవేశపెట్టలేదని, అటువంటి వ్యక్తితో నువ్వు జతకట్ట వద్దని పవన్ కు అనేకసార్లు చెప్పాన్నారు. చంద్రబాబు నాయుడుతో పవన్ జతకట్టి తన పరువును తానే తీసుకుని అభిమానులు, ప్రజల దృష్టిలో చులకనాయ్యడన్నారు. చంద్రబాబు నాయుడు మోసం ఈరోజుతో మొదలైంది కాదని, ఎన్టీఆర్ పై చెప్పులు వేయించి, అవమానపరిచి, వెన్నుపోటు పొడిచి పార్టీని అష్టగతం చేసుకున్న నాటి నుండే ప్రారంభమైందన్నారు. ఉద్దానం సమస్య మీద చంద్రబాబు నాయుడుకి పవన్ లేఖ రాస్తే ఒక డాక్టర్ను పంపించి చేతులు దులుపుకున్నాడన్నారు. ఉద్దానం బాధితులకు రక్షితమైన మంచినీరు అందించేందుకు జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టారని, రూ. 700 కోట్ల రూపాయలతో డయాలసిస్ రీసెర్చ్ సెంటర్ నిర్మించి బాధితులకు జగన్ ప్రభుత్వం అండగా నిలిచారని, మీరు లేవనెత్తిన ఉద్దానం సమస్యను జగన్ పరిష్కరిష్కరించడం వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ముఖ్యమంత్రిజగన్ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా... అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు అర్థం చేసుకొని రాబోయే ఎన్నికల్లోజగన్‌ప్రభుత్వానికి అండగా నిలవాలని, పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిని గీతకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు గండేపల్లి బాబీ,మాకినీడీ శేషు కుమారి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పి జ్యోతి, మాజీ జడ్పిటిసి పిట్టా వెంకట మాధురి, రవణక్కపేట సర్పంచ్ కాజులూరు ప్రియ, కౌన్సిలర్ పెద్దపాటి రాజేష్, భూషణం, రాసంశెట్టి భవాని,కాజులూరి ప్రియ తదితరులు ఉన్నారు.

## ద్వారంపూడి ఆరోపణలు అవాస్తవం



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి కూటమి ఎంపీ అభ్యర్థి తంగేళ్ళ ఉదయ్‌శ్రీనివాస్‌పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన కాకినాడ సిటీ కోఆర్డినేటర్ బొలిశెట్టి సత్యనారాయణ (సత్య) అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రశ్నిస్తే అర్థం లేని ఆరోపణలు, సమాధానాలు చెపుతున్నారన్నారు. వ్యక్తిగత దూషణలు సంస్కారం కాదని హితవు పలికారు. గత గెలుపు ద్వారంపూడి ప్రతిభ కాదని, జనసేన, తెదేపా విడివిడిగా పోటీ చేసినందున మాత్రమే గెలిచారని అన్నారు.

ద్వారంపూడి వ్యక్తిగత వివరాలు తన వద్ద ఉన్నాయని, తాను సంస్కారంతో వ్యక్తిగత విషయాలు మాట్లాడడం లేదన్నారు. అడిగిన దానికి సమాధానం చెప్పాలని, అనవసర విషయాలు వద్దన్నారు. కేవలం ఓడిపోతాననే భయంతో ద్వారంపూడి ఇలా మాట్లాడుతున్నారన్నారు. ప్రజలు విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకొని మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో దుగ్గన బాబ్జి, సబ్బతి ఫణేశ్వరరావు, మాకిరెడ్డి భాస్కర్, నల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట దిశ దశ మార్చేది తోటనే

**– ఎన్నికల ప్రచారంలో ప్రసూన**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ దిశ దశ మార్చేది తోట నరసింహం అని నరసింహం కుమార్తె ప్రసూన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు జగ్గంపేట నెహ్రూ కాలనీ, టీచర్స్ కాలనీ గోకవరం రోడ్డులో ఆమె ప్రచారం నిర్వహించారు. ముందుగా నెహ్రూ కాలనీలో ఉన్న వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ జగ్గంపేట వై యస్ ఆర్ సీపీ కంచుకోట అని, జగనన్న సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి మరల జగన్మోహన్ రెడ్డి గారిని గెలిపించి రెండవ సారి ముఖ్యమంత్రి ని చేస్తాయన్నారు. జగ్గంపేటకి గతంలో నాన్న నరసింహం గారు ఎంతో అభివృద్ధి చేసారని, మరల ఇప్పుడు దశ పథకాలతో జగ్గంపేట దిశ మార్చేందుకు ముందుకు వచ్చారన్నారు. జగ్గంపేట గత ఐదు రోజులుగా ప్రచారం చేస్తున్నామని అందరి నుండి చక్కటి స్పందన వస్తుందన్నారు. గెలుపు పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సచివాలయం 2 కన్వీనర్ రెడ్డి భాను ప్రతాప్ దంపతులు ప్రసూనను సన్మానించారు. ప్రచారంలో సీనియర్ నేత కాకినాడ జిల్లా జెసి యస్ కో ఆర్డినేటర్, తుని పరిశీలకులు ఒమ్మి రఘురామ్, ఉప సర్పంచ్ బండారు రాజా,ఎంపీటీసీలు చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను, పార్టీ నాయకులు నీలపల్లి అప్పారావు,తులా రాము, రామకుర్తి జగాలు, యస్ ఏ గఫూర్, భూమాడ గణపతి,సప్పా రఘునాథ్, సాకా రాజ్ కుమార్, దత్తి శ్రీనివాసు, బోడా విజయ కుమార్, కొండ్రోతు పైడియ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీలు వైఎస్ఆర్సిపికి అండగా నిలవాలి

**– క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** క్రిస్టియన్ మైనారిటీలంతా వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలవాలని క్రిస్టియన్ మైనారిటీసెల రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ జాన్ బెన్నీ లింగం కోరారు. పిఠాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ... విద్యావంతురాలైన పిఠాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా చేత విశ్వనాధుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవరం నుండి పోటీ చేశారని, అక్కడి నుంచి ఇప్పుడు పిఠాపురం వచ్చారని, గాజువాక భీమవరం ప్రజలకు పవన్ కళ్యాణ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తన తల్లిని దూషించారంటూ ఆవేశంతో ప్రసంగించిన పవన్ కళ్యాణ్ ఏ మొహం పెట్టుకుని వాళ్లతో పొత్తు పెట్టుకున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బిజెపి పాచిపోయిన లడ్డులు ఇచ్చిందంటూ విమర్శించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం ఆశించి బిజెపి చెంతకు చేరారో ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వాటర్ లందరూ విజ్ఞప్తి ఆలోచించాలని, అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగే విధంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం జగన్మోహన్ రెడ్డికి క్రిస్టియన్ మైనార్టీలంతా మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను వైఎస్ఆర్సిపికి ఫ్యాన్ గుర్తుపైన వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో వైసీపీ పార్టీకి అనూహ్యస్పందన



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలోని అన్ని గ్రామాలలో వైసిపి ఎంపిటిసి ప్రచారానికి భారీ స్పందన పేద వర్గాల నుంచి కనపరుస్తున్నారు ప్రధానంగా సంక్షేమ పథకాలు వృద్ధుల పింఛను ఇంగ్లీష్ మీడియం చదువు నవరత్నాల పట్ల ప్రజలు ఆసక్తి కనపడుతున్నారు గ్రామ గ్రామాన వైసీపీ కార్యకర్తల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ఆదరణ వ్యక్తపరుస్తున్నారు.

# భూ హక్కు చట్టంతో రైతులకు అపార నష్టం

**– పౌరుల ఆస్తులకు ఎసరు పెట్టేలా రూపకల్పన**
**– ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి**
**– ప్రముఖ న్యాయవాది బీఎస్పీ లీడర్ వెన్నపు సుధాకర్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల చట్టం ఎ.పి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/ 2023 అక్టోబర్ 31 నుండి అమలులోకి వచ్చే విధంగా జీవో నెంబర్ 572 విడుదల చేసింది.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అసలు ఉద్దేశం భూమిపై భద్రత కల్పించడం కానీ ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ చట్టం అమలయితే ఉన్న భూములను కోల్పోయే ప్రమాదం ఉందని భూ వివాదాలను సివిల్ కోర్టు పరిధి నుంచి తప్పించారని వివాదాలను పరిష్కరించుకునే క్రమంలో సివిల్ ప్రొసీజర్ కోడ్ అనుసరించాల్సిన అవసరం లేదని చట్టంలో ఉంది అని కానూరు గ్రామానికి చెందిన బిఎస్పి నాయకులు ప్రముఖ న్యాయవాది వెన్నాపు సుధాకర్ అన్నారు ఈ చట్టం వల్ల సామాన్య ప్రజలకు పూర్తిగా నష్టం జరుగుతుందని తమ భూములు కోల్పోయే ప్రమాదం ఉన్నది అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అసలు ఉద్దేశం భూమిపై భద్రత కల్పించడం కానీ ఈ చట్టం అమలయితే ఉన్న భూములు కోల్పోయే ప్రమాదం ఉంది అన్నారు. ఫిలిప్పైన్స్ ఆస్ట్రేలియా సింగపూర్ యూకే న్యూజిలాండ్ తదితర దేశాలలో మోడల్ వేరుగా ఉన్నది అక్కడ ఆ చట్టాన్ని టైటిల్ గ్యారెంటీ అక్ట్ అంటారు ఉదాహరణకి మనం ఒక వస్తువు మీద ఇన్సూరెన్స్ ఎలా చేస్తామో అలాగే ల్యాండ్ మీద ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేస్తుంది. కొన్నవాళ్లు ఆస్తి నష్టపోతే అక్కడ ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లిస్తాయి కానీ మన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిల్ ఇన్ చట్టం సెక్షన్ ఫైవ్ ప్రకారం వీఆర్వో ఏ వ్యక్తినైనా నియమించవచ్చు అని ఉందని ఇందులోనే కుట్ర కోణం ఉందని ఈ యాక్టో నేరుగా ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ ఆఫీసర్ ని ఆశ్రయించాలని పేర్కొన్నారని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని నాలుగు మూల స్తంభాలలో న్యాయస్థానం ఒకటి తమకు అన్యాయం జరిగినప్పుడు కోర్టును ఆశ్రయించడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే డివిజినల్, జిల్లా న్యాయస్థానాలకు వెళ్లకుండా ఆంక్షలు విధించడం రాజ్యాంగ విరుద్ధం. వివాదాలు వస్తే దాని పరిష్కరించేది రెవెన్యూ వ్యవస్థ చేతిలో పెట్టి న్యాయస్థానం పరిధి నుండి తొలగించి నిర్వీర్యం చేసింది అన్నారు అసలు భూ హక్కు చట్టం వల్ల విదేశాలలో అవినీతి నిర్మూలించారు కానీ అక్కడ అన్ని వ్యవస్థల లో పారదర్శకత్వం ఉందిజవాబుదారీతనం ఉంది మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో అవినీతి ఎక్కువ ఇక్కడ అవినీతిని పూర్తిగా నిర్మూలించలేదు ఇక్కడ రెవెన్యూ వ్యవస్థ చట్టం చేతిలో ఉండటం వలన స్థానిక ఉన్నతాధికారుల పై రాజకీయ నాయకుల పెత్తనం జోక్యం ఎక్కువగా ఉండటం వలన ప్రజలు తీవ్రంగా నష్టపోతారు అన్నారు ఈ చట్టంలో అత్యంత లోపం ల్యాండ్ టైటిలింగ్ రిజిస్టర్ ఆఫీసర్ కి ఎటువంటి అధికారం ఉండదు తర్వాత అధికారి ల్యాండ్ అప్లికేట్ అధికారి జాయింట్ కలెక్టర్ హోదా గల వ్యక్తి వారిని నామినేటెడ్ చేస్తారు దాంతో సామాన్యుడికి అందుబాటులో ఉండరు అలాగే ల్యాండ్ ట్రిబ్యునల్ గా ఉన్నటువంటి చీఫ్ సెక్రటరీ ఐఏఎస్ అధికారులు ఇతర సభ్యులు కూడా సామాన్యులకు అందుబాటులో ఉండరు ముఖ్యంగా సెక్షన్ 14 సెక్షన్ 15 మార్పు చేయాలి అన్నారు ఈ చట్టంలో అథారిటీకి తప్పుడు సమాచారం ఇచ్చిన ఇవ్వకపోయినా అధికారులే సంబంధిత వ్యక్తికి ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా 50,000 రూపాయల జరిమానా లేదా రెండింటిని విధించవచ్చు అనటం చాలా దుర్మార్గం అన్నారు ఏది ఏమైనా ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత దుర్మార్గమైన చట్టం అని ప్రజలు ప్రభుత్వ ఆస్తులను అధికారంలో ఉన్న వాళ్ళు కొట్టేయడానికి అనువుగా దీన్ని తెచ్చారని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అటవీ భూములను అటవీ యేతర భూములుగా మార్పు చేసి బిజెపి ప్రభుత్వం ఆదివాసీలకు అన్యాయం చేస్తుంది



**– ఎమ్మెల్సీ ఐ వి రావు**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** దేశంలో రాష్ట్రంలో ఆదివాసీలు ఎక్కువగా నివసించే చోట అటవీ భూములను అటవీ ఇతర భూములుగా మార్పు చేసి అంబానీ, అదానీ, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి కేంద్రంలో నరేంద్ర మోడీ( బిజెపి) ప్రభుత్వం ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తుందని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శిఐ వి రావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో ఇండియా కూటమి బహిరంగ సభ నిర్వహించారు. తొలితగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఇండియా కూటమి నాయకులు సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాలుఎర్ర జెండాలతో అల్లూరి జంక్షన్ గాంధీ సెంటర్ మీదుగా నూకాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వంవైసిపి ఎంపీలు, టిడిపి ఎంపీలు అనేకమంది ఈరోజు అడవి మీద ఆదివాసీలను అణిచివేసేచట్టాలు తీసుకు వస్తున్నారన్నారు.

ఇలాంటి తరుణంలో మన సిపిఐ, సిపిఎం అభ్యర్థులను పార్లమెంటుకు, శాసనసభలకు పంపినట్లయితే ఆదివాసి వ్యతిరేక చట్టాలను అడ్డుకోవడం జరుగుతుందన్నారు. అలానే బయట గిరిజన, ప్రజా సంఘాలను కలుపుకొని ఆదివాసి హక్కులపై పోరాటాలు చేయడం జరుగుతుందని ఐ వి రావు తెలిపారు. అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అప్పల నరస, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిలోతా రామారావు లను సుత్తి కొడవలి నక్షత్రం రెండు గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఐవీ రావు ప్రజలను అభ్యర్థించారు. సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు :–ఈ రాష్ట్రాన్ని ఏజెన్సీ ప్రాంతాన్ని నరేంద్ర మోడీ కబ్జా చేయడానికి దండయాత్ర చేస్తున్నారని శ్రీనివాస్ రావు విమర్శించారు. అటవీ చట్టాలు, ఉపాధి హామీ రాష్ట్ర ప్రభుత్వంసక్రమంగా నిర్వహించలేక పోతుందనిఆరోపించారు.

మోడీ అహంకార పు పాలనకు దేశంలో 27 పార్టీలు ఆధ్వర్యంలో ఈరోజు మోడీకి వణుకు పుట్టిస్తున్నాయన్నారు. రాజమహేంద్రవరం సభలో మోడీ కాంగ్రెస్ గురించి 15 నిమిషాలు, వైసిపి గురించి ఐదు నిమిషాలు ప్రసంగించడమే నిదర్శనమన్నారు. కిషోర్ చంద్రదేవ్, చలసాని శ్రీనివాసులు ఇండియా కూటమికిమద్దతు ఇచ్చారని,సామాన్య ప్రజల హృదయ స్పందనగా ఉన్న పౌర సమాజం ఇండియా బ్లాక్ పార్టీ సిపిఎం పార్టీని బలపరుస్తూ యావత్ ప్రజానీకం రాష్ట్ర రక్షణ కోసం అభివృద్ధి సామాజిక న్యాయం కోసం గిరిజన సంఘం ఎస్సీ ఎస్టీ బిసి లకు అండగా ఉండే ఎర్రజెండా పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

–లోతారామారావు

రాష్ట్రంలో రంపచోడవరం నియోజకవర్గం అతి పెద్ద నియోజకవర్గం అని ఈ ప్రాంతంలో నూటికి 40 శాతం గ్రామాలకు రహదారి సదుపాయం లేదని ప్రాజెక్టులు, చెక్ డాములు, ఉపాధి చెరువులు ఉన్న మరమ్మతులు లేక సాగు నీరందక ఈ ప్రాంతంలో భూములు ఎడారిగా మారి పంటల పండించని దుస్థితిలో రైతులు ఉన్నారని రంపచోడవరం నియోజకవర్గం ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోటా రామారావు అన్నారు.

స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్ళు గడిచిన ఈ నియోజకవర్గంలో కొండలపై నివసిస్తున్న ఆదివాసీలు వైద్యం నిమిత్తం హాస్పిటల్‌కి వెళ్లాలంటే డోలు కట్టుకొని వెళ్లాల్సిందే గాని నేటికీ రహదారి సదుపాయం లేని గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్ట్ పార్టీ తరపున గెలుపొందిన సిపిఎం సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థులు40 సంవత్సరాలు ప్రజల పక్షాన అసెంబ్లీలో గొంతు వినిపించడం జరిగిందని ఒక్కసారి రంపచోడవరం నియోజకవర్గం, అరకు పార్లమెంట్ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి, గిరిజన అభివృద్ధికి పాట పాడడం జరుగుతుందని రామారావు కోరారు. గిరిజన సంఘం నాయకులు కోండ్ల సూరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కిరణ్,జగన్నాథం, రామరాజు, మహమ్మద్ అలీ, సతీష్, శ్రీను కాంగ్రెస్, సిపిఐ సిపిఎం నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# సర్పవరం గ్రామంలో కన్నబాబు ప్రచారం

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక భావన్నారాయనపురంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, రాబోయే ఎన్నికల్లో పింక్ బ్యాలట్ బాక్స్‌లోని 1వ నంబర్ లో ఉన్న ఫ్యాన్ గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి, బ్రహ్మరథం పట్టారు.




# ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ వెబ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులు కాకినాడ జిల్లాలో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంనకు రాకుండానే వారి వారి ఇళ్ళు మరియు స్వస్థలాల నుండే ఆన్ లైన్ లోనే ఎపిజాబ్.ఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్ పోర్టల్‌లో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు విద్య అర్హతలు నమోదు చేసుకోనవచ్చునని జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. 10వ తరగతి నుండి ఆ పై విద్యార్హత కల్గిన వారు మరియు పదవ తరగతి లోపు చదువుకున్న వారు తమ మొబైల్, ల్యాప్ టాప్ మరియు కంప్యూటర్ సిస్టం ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. సదరు ఎపిజాబ్.ఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్ పోర్టల్ లో ముందుగా లాగిన్ క్రియేట్ చేసుకొని తదుపరి ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాత జిల్లా ఉపాధి కార్యాలయంలో మీ దరఖాస్తు పరిశీలించి ఆమోదం తెలిపిన వెంటనే వారి మొబైల్ నంబరుకు మెసేజ్ వస్తుందని, ఆ మెసేజ్ వచ్చిన తదుపరి సదరు దరఖాస్తు దారులు లాగిన్ అయి ఎంప్లాయిమెంట్ కార్డు ను డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. అదే విధంగా ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ కార్డు ఉన్నవారు వారి రెన్యువల్, అదనపు విద్య అర్హతలు నమోదు ఆన్‌లైన్‌లోనే చేసుకొనుటకు సౌలభ్యం ఉందన్నారు.వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి సదరు వెబ్ పోర్టల్‌లో మన జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాబ్ మేళాల సమాచారం లభిస్తుందన్నారు. ఇతర సహాయం కొరకు కార్యాలయ పనివేళలో 10:30 నుండి 5:00గం వరకు 0884 2373270 నంబరును సంప్రదించాలని కాకినాడ జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు తెలియజేశారు.

# కొండబాబు పాలనలో కాకినాడకు స్మార్ట్ సిటీ - ద్వారంపూడి పాలనలో కాకినాడకు గంజాయి డ్రగ్స్

### 45 వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కొండబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్ :**గత తెలుగుదేశ ప్రభుత్వ హయంలో కొండబాబు పాలనలో కాకినాడకు స్మార్ట్ సిటీ తీసుకువస్తే వైసిపి పాలల్లో ద్వారంపూడి కాకినాడకు గంజయ్య డ్రగ్స్ తీసుకువచ్చాడని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండబాబు సోమవారం స్థానిక 45 వ డివిజన్ నందు పర్యటించి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కాకినాడ అభివృద్ధికి స్మార్ట్ సిటీగా ఎంపిక చేసి అభివృద్ధి చేయడం జరిగితే, ఐదేళ్ల వైసిపి పాలనలో కాకినాడ నగరాన్ని స్మార్ట్ సిటీ ముద్ర చెరిపివేసి కాకినాడకు గంజాయి డ్రగ్స్ సిటీగా మార్చేశారని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బాట కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ



కూటమిని అధికారంలోకి తీసుకురావాలని, జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదని, చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందని, అటువంటి మంచి పాలన కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గుమ్మళ్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు సుంకర రామకృష్ణ, కేలంగి ప్రసాద్, వాకాడ శ్రీనివాసరావు, మూడే రాజబాబు, దీనా అనిల్, అంకం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నేలకు అభివృద్ధి అడుగులు నేర్పిన చంద్రబాబును మళ్ళీ రప్పిద్దాం

### - పాటి చలపతిరావు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక పంచాయతీలో గంగారం గంగవరం గ్రామంలో రంప చోడవరం నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిని తెలుగుదేశం పార్టీ మిరియాల శిరీష దేవి మరియు అరకు పార్లమెంట్ అభ్యర్థిని బిజెపి శ్రీమతి కొత్తపల్లి గీతకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అలాగే కోటెం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి మాట్లాడుతూ తెలుగు నేలకు అభివృద్ధి అడుగులు నేర్పిన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుంది అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్, జనసేన నాయకులు యాసం రాజేష్, మర్మం ప్రవీణ్, జలగం శ్రీను, ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్, దుద్దుకూరు రాము, సరిహద్దు వెంకన్న, సద్దెనపు సత్యనారాయణ, బందారుపల్లి బాబు, దాడి ప్రవీణ్, దాడి రామకృష్ణ, కొత్తూర్తి కోటయ్య, కొత్తూర్తి శ్రీకాంత్, పాలడుగు నవీన్, బొద్దులూరి తిరుమలేశ్వరరావు, లంక హరీష్, సిర్ర రామారావు, కొర్రపాటి సాయి, సకుర్తి యశ్వంత్, మద్దిపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బీసీ సంఘాలన్నీ ఒక్కతాటిపైకి

### ఎన్డీఏకి అనుకూలంగా రావాలి -మాజీ మంత్రి పితాని



**పెరవలి, మేజర్ న్యూస్ :** బీసీ సంఘాలన్నీ ఒకతాటిపైకి రావాలని మనమంతా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి తెలుగుదేశం పోలీస్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ అన్నారు మే ఆరో తేదీ సోమవారం మాజీ మంత్రి పితాని పెరవలి మండలంలోని పిట్టల వేమవరం మల్లేశ్వరం అన్నవరప్పాడు ఖండవల్లి ముక్కామల గ్రామాల్లో పర్యటించి బీసీ సంఘాల నేతలను కలిశారు బీసీల ద్రోహి జగన్ అని బీసీ లందరూ ఒకతాటిపైకి వచ్చి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు నిడదవోలు నియోజకవర్గం లో బీసీ వర్గాలన్నిటిని కలిసి కందుల దుర్గేష్ కి గాజు గ్లాస్ గుర్తుకు ఓటేయమని పెరవలి మండలంలోని బీసీ నాయకులతో ఆత్మీక కలయికకి వచ్చిన మాజీ మంత్రివర్యులు పితాని సత్యనారాయణ అన్నారు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ పీతానికి తెదేపా నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు బీసీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ భూపతి రాజు రవి వర్మ తెలుగుదేశం మండల అధ్యక్షులు అతికాల శ్రీను, మాజీ ఎంపీపీ కోటిపల్లి మురలీకృష్ణ ల తో పాటు పెద్ద సంఖ్యలో ఉమ్మడి పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొదటిరోజు 888మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు

### ఆర్డీవో అచ్యుత అంబారీష్

**నర్సాపురం,మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికలు 58 నరసాపురం నియోజకవర్గంసంబంధించి సోమవారం స్థానిక వైఎన్ ఎం కళాశాల బిఈడి కాలేజ్ తరగతి గదుల్లో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ను 888 మంది ఎన్నికల సిబ్బంది వినియోగించు కున్నారని నరసాపురం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారిష్ చెప్పారు.ఈ రెండు రోజుల్లో పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకొని వారు ఈనెల 8,వ తేదీ బుధవారం నుండి11,వ తేది శనివారం వరకు నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసి ఫెసిలిటేషన్ సెంటర్ యందు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారిష్ పేర్కొన్నారు. ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు.

# హీట్ వేవ్స్ నుండి రక్షణకు కార్మికులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి

### - ఉపకార్మిక కమిషనర్ కేశవరావు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విపత్తు నివారణ సంస్థ వారు 2024 సంవత్సరమునకు గాను రాష్ట్రము నందు అధిక ఉష్ణోగ్రతలు ఉండవచ్చు అని తెలుపుతూ 2024 సంవత్సరమునకు గాను వేడి తరంగాల (హీట్ వేవ్స్) నుండి కార్మికులు తమని తాము రక్షించుకునేందుకు కార్య ప్రణాళికను తెలపడం జరిగిందని, వారి కార్య ప్రణాళికను అనుసరించి కాకినాడ జిల్లా కలెక్టర్ రాబోవు వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండవచ్చని, ఈ అధిక ఉష్ణోగ్రత సమయంలో దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలు మరియు భవన మరియు ఇతర నిర్మాణ కట్టడాలలో పనిచేసే కార్మికులు మరియు కర్మాగారాలలో పనిచేసే కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేయడం జరిగిందని కాకినాడ ఉపకార్మిక కమిషనర్ గోదావరి కేశవరావు తెలియజేశారు.

వాతావరణం యొక్క అవసరాలు మరియు పరిస్థితులకు అనుగుణంగా కార్మికులు/ఉద్యోగుల పని గంటల రీషెడ్యూలింగ్ చేయాలన్నారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించడానికి మరియు వేసవి యొక్క ప్రతికూల ప్రభావాలకు గురికాకుండా ఉండటానికి ప్రాంగణంలో అన్ని భౌతిక సరైన సౌకర్యాలను అందించాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవడం ద్వారా సాధారణ స్థితికి వచ్చే వరకు క్రమ వ్యవధిలో ప్రతి పనివాడు మరియు ఇతర ఉద్యోగుల ఆరోగ్య సమస్యలను క్రమం తప్పకుండా నిర్వహించడం మరియు పర్యవేక్షించడం చేయాలన్నారు. ఎమర్జెన్సీ ఐస్ ప్యాక్లు మరియు హీట్ ఇల్నల్ ప్రివెంటివ్ మెటీరియల్స్ కార్మికులందరికీ అందించాలన్నారు. వేడి తరంగాల సమయంలో, మధ్యాహ్నం సమయంలో అంటే (మధ్యాహ్నం 12-00 నుండి సాయంత్రం 4-00 వరకు) మధ్య, బహిరంగ కార్మికుల షెడ్యూల్లు వేడి నుండి దూరంగా మార్చబడతాయన్నారు. ఓఆర్ఎస్, ఐవి ద్రవాలు వంటి అత్యవసర మందులు, ప్రథమ చికిత్స వస్తు సామగ్రిని పని ప్రదేశాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల సమయంలో తీసుకోవలసిన విపరీతమైన వేడి మరియు రక్షణ చర్యల యొక్క ఆరోగ్య ప్రభావాలపై యజమానులు, ఆరుబయట కార్మికులు మరియు కార్మికులకు శిక్షణను నిర్వహించాలన్నారు. ఎక్కువ రిస్క్ ఉన్న అవుట్ డోర్ వర్కర్లను గుర్తించడానికి మరియు హై-రిస్క్ రోజులలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడానికి ఐఎండి లేదా హీట్ ఐలాండ్ మ్యాప్ నుండి రేడియేషన్ మ్యాప్‌తో కప్పబడి ఉండే నిర్మాణ స్థలాల మ్యాచ్లు మరియు అవుట్ డోర్ వర్క్ స్పాట్లను ఉపయోగించుకోవాలన్నారు. హీట్ అలర్ట్ మరియు యాక్షన్ కమ్యూనికేషన్లో చేర్చడానికి ఫ్యాక్టరీ మెడికల్ ఆఫీసర్, కాంట్రాక్టర్లు మరియు ఇంటి వైపు ఫ్యాక్టరీయేతర కార్మికుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. కార్మికులలో డీహైడ్రేషన్ను నివారించే చర్యలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యాలయానికి సమీపంలోని ప్రాంగణంలో ఎక్కువ మరియు తగినంత సంఖ్యలో విశ్రాంతి స్థలాలను అందించడం మంచిదన్నారు. అవసరమైన అన్ని ఐస్ ప్యాక్ లు, చల్లని నీరు మరియు హెచ్ఆర్ఐ కేసుల ముందస్తు నిర్వహణతో అంబులెన్స్ సౌకర్యాన్ని అందించాలన్నారు. వేడి సంబంధిత వ్యాధుల నివారణకు సంబంధించిన పోస్టర్లను తప్పనిసరిగా ప్రాంగణంలో ప్రదర్శించాలన్నారు. గది ఉష్ణోగ్రతను తగ్గించడానికి నీరు త్రాగుట, విండో షేడ్స్ ఉపయోగించడం, ఫ్యానింగ్ మరియు క్రాస్ వెంటిలేషన్ వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల ఉద్యోగులకు సంబంధించి ఇంటర్ స్టేట్ మైగ్రెంట్ వర్కర్స్ (ఉపాధి నియంత్రణ మరియు సేవా నిబంధనలు) చట్టం, 1979కి సంబంధించిన అన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చేయడానికి, ఇతర రాష్ట్రాల ఉద్యోగులకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కూడా అభ్యర్థించారు. వలస కార్మికుల శ్రేయస్సు గురించి చర్యలు తీసుకోవాలన్నారు.

కావున,దుకాణాలు,సంస్థలు, ఫ్యాక్టరీలు మరియు భవన మరియు ఇతర నిర్మాణ కట్టడాలలో పనిచేసే కార్మికులు మరియు కర్మాగారాలలో పనిచేసే కార్మికులకు మరియు వారి యాజమాన్యం వారు ఈ పైన తెలిపిన సూచనలు తప్పక పాటించి కార్మికులందరూఈఅధిక ఉష్ణోగ్రతల బారినుండి తప్పించి తమ ఆరోగ్యములను కాపాడుకోవలెనని కాకినాడ ఉపకార్మిక కమిషనర్ గోదావరి కేశవరావు సూచించారు.

# యువత భవిష్యత్తును నాశనం చేసిన వైసిపి

### - తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి.



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యువత భవిష్యత్తును వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గం కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. కాకినాడ రూరల్ మండలం గైగోలుపాడు గ్రామంలో టీడీపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి,కూటమి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ తనయుడు పంతం సందీప్‌తో, తమ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల ద్వారా ప్రజలకు అందే లబ్దిని వారు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఎన్నికల ముందు లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని వైసిపి విస్మరించిందని విమర్శించారు. ఏటా జాబ్ కేలండర్ అని చెప్పి కేవలం వాలంటీర్ల జాబులు మాత్రం ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలోని యువత ఉపాధి నిమిత్తం ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం జరిగిందని రానున్న కాలంలో అలా జరగకుండా చేయడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామన్నారు. వైసిపి అరాచక పాలనకు అంతం పలికేందుకు అందరూ కృషి చేయాలి అన్నారు. యువత అంటే బానిసలుగా వైసిపి ప్రభుత్వం చూసిందని మండిపడ్డారు. చంద్రబాబుతోనే యువత భవిష్యత్తు ముడిపడి ఉందని మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడం చారిత్రక అవసరమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు కూటమి మేనిఫెస్టో ప్రజలందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూహక్కు చట్టంతో భూమి యజమానులకు శ్రీరామరక్ష

### ఎవరి భూమి ఎంత ఉందో ఖచ్చితంగా తెలుస్తుంది

### ప్రతిపక్షాల దుష్ప్రచారం నమ్మొద్దు ..డా. అనుసూరి పద్మలత



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల యాజమాన్య చట్టం-2022 (చట్టం నెం.27/2023)తో భూమి యజమానులకు మేలు జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనుసూరి పద్మలత చెప్పారు.ఈ చట్టం వల్ల జగన్ ప్రభుత్వం ప్రజల భూములను లాక్కుంటుందని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.శాటిలైట్ సిటీలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో డాక్టర్ పద్మలత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు భూమి ఇచ్చేవారేకాని లాక్కునే వారు కాదని స్పష్టం చేశారు.ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు శ్రీరామరక్ష అని అన్నారు.మనం తీసుకోబోయే భూమి న్యాయబద్ధమైనదా కాదా అనే స్పష్టత ఇచ్చేదే భూమి హక్కుల యాజమాన్య చట్టమని పేర్కొన్నారు.ఇది కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన చట్టమని,ఈ చట్టంతో భూకబ్జా లను,అనధికార ఆక్రమణలను అరికట్టవచ్చని డాక్టర్ పద్మలత చెప్పారు.యజమానికి తన భూమిపై న్యాయబద్ధమైన పూర్తి రక్షణ ఉంటుందన్నారు.ఈచట్టం 2022 లో అసెంబ్లీలో చేసినప్పుడు ప్రతిపక్షానికి చెందిన పయ్యావుల కేశవ్ ఈ చట్టం వల్ల భూ యజమానులకు మేలు జరుగుతుందని,వారి భూమికి శ్రీరామరక్ష అని మద్దతు ప్రకటించారని, అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలను ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు మరిచిపోయి వ్యతిరేక ప్రచారం చేయడం సిగ్గు చేటని డాక్టర్ అనుసూరి పద్మలత ధ్వజమెత్తారు.తాము చెప్పంది కాకుండా వేరేగా చట్టం చేశారని అనడం వారి దివాలా కోరు రాజకీయాలకు అద్దం పడుతోందని మండిపడ్డారు.ఆరోజు చట్టం చేస్తున్నప్పుడు అసెంబ్లీలో నిద్రపోయారా అని ఆమె ప్రశ్నించారు.ఒకప్పుడు కావిళ్ళతో భూమిని కొలిచేవారని దానివల్ల పూర్తిగా భూమి ఎంతనేది తెలిసేది కాదన్నారు.ఆతర్వాత బ్రిటిష వారి హయాంలో ఈ చట్టం జరిగిందని వందేళ్ళ తర్వాత మళ్ళీ ఇప్పుడు మన ప్రభుత్వం దీనిపై సమగ్ర చట్టం చేసి భూ యజమానులకు రక్షణ కల్పిస్తోందని,దీనిపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని డాక్టర్ అనుసూరి పద్మలత విమర్శించారు.

# ఆచంటలో మరోసారి వైసిపి జండా ఎగరడం ఖాయం

**పెనుగొండ, మేజర్ న్యూస్:**చంద్రబాబు మాటలకు మోసపోతే రాష్ట్రంలో తిరిగి జన్మభూమి కమిటీలకు పేదప్రజలు బలికావాల్సి వస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు హెచ్చరించారు. సోమవారం పెనుగొండలో బస్టాండ్ సెంటర్,చింతగింజలవారి వీధి, రెల్లీ వీధి, గుబ్బల గూడెం, జిలం చెరువు, ఇందిరా శాంతి నగర్, మారేమ్మ గూడెం, దొంగ గూడెం, శాంతి నగర్‌ల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ, వలంటీరు వ్యవస్థలను తీసుకువచ్చారన్నారు. దీంతో ఎవరి చుట్టూ తిరగకుండా పథకాల లబ్ధి నేరుగా పేదల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు.

అయితే,చంద్రబాబు, కూటమి నాయకులు పెన్షనర్లను ఇబ్బందులు పాలు చేశారన్నారు.నియోజకవర్గంలో పితాని కులసంఘాలను బెదిరిస్తున్నారని విమర్శించారు. ఓటమి కళ్లముందుకు కనిపిస్తుంటే నిద్రపట్టక పితాని దుష్ప్రచారాలు చేస్తున్నారనిఅన్నారు.ఎన్ని చేసినా ప్రజలకు వాస్తవాలు తెలుసునని, ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ మరోసారి జెండా ఎగురవేయబోతుందన్నారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం...

### -ప్రజల విశేష స్పందనతో చైతన్య రథంపై కాట్రావులపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రాభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని జగ్గంపేట నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి లో జగ్గంపేట టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ప్రజల విశేష స్పందనతో అడుగున జన నీరాజనాలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అవ్వాతాతలకు నెలకు రూ.4 వేలు పెన్షన్ నేరుగా ఇంటి వద్దకే తెచ్చి అందిస్తామన్నారు. ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ రూ .1000 కలిపి జూలై నెలలో మొత్తం రూ.7 వేలు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. గత 42 సంవత్సరాలుగా మీ మధ్యనే ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన నాకు మీ చల్లని ఆశీస్సులు అందించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో కూటమి ఉమ్మడి కాకినాడ ఎంపీగా పోటీచేస్తున్న తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ను ఆశీర్వదించి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు, యేలేటి బాబి,మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, కంటే రామారావు, వెన్న వీరబాబు, బిక్కిన బాబి,రాయుడు శ్రీను, సుంకర శ్రీనివాస్, పప్పు గణేష్, రాయుడు శివ ప్రసాద్, దోమడ శ్రీను, సందక సాంబ శివ సూరిమిల్లిసత్తిబాబు, తుమ్మా దుర్గారావు, కారిచర్ల సత్తిబాబు, లంక సత్తిరాజు, గోల్లేపల్లి సత్తిబాబు తాతపూడి సురేష్, కట్టు అబ్బులు, పల్లపాటి సురేష్ జనసేన-బీజేపీ-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీకి షాకిచ్చిన గోకవరం దళిత నాయకులు



**గోకవరం, మేజర్ న్యూస్ :** గోకవరం గ్రామంలో వైసిపికి అతిపెద్ద భారీ షాక్ తగిలింది.కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సారద్యంలో రోజురోజుకి టిడిపి బలపడుతుంటే వైసీపీకి మాత్రం గ్రూపు తగాదాలతో నాయకులు పార్టీకి దూరమవుతున్నారు. వైసిపికి వెన్నుదన్నుగా ఉన్నటువంటి దళిత నాయకులు జగ్గంపేట నియోజకవర్గంలో రోజు రోజుకి దూరమవుతూనే ఉన్నారు. కస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, దాసరి సతీష్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ గునిపే భరత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళిత నాయకులు వైసిపి వీడి టిడిపిలో జాయిన్ అయ్యారు. పంచాయతి మాజీ వార్డ్ మెంబర్లు మచ్చ మోహన్,మడతల రమేష్,వారితో పాటుగా నల్లి బుజ్జి,నరిసెట్టి రామకృష్ణ,జక్కలవెంకటేశ్వరావు,మచ్చాబుజ్జి,బండారు జయబాబు, మెల్లిమి బాబురావు,పేదూరి నాగేశ్వరావు, కొండేటి పాపారావు, పిల్లి నిరంజన్ కుమార్, మార్గాని వీరబాబు తదితరులు టిడిపిలోకి జాయిన్ అయ్యారు. వీరందరికీ టిడిపి కండువాతో సాదరంగా ఆహ్వానించిన జ్యోతుల నెహ్రూ. ఈ కార్యక్రమంలో చింతల రవికాంత్, చింతల అనిల్, కొంగరపు రాజు, బోలగుండ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు తాయిలాలు?

### ప్రేక్షక పాత్ర పోషించిన అధికారులు!

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు పట్టణంలోని కోడే వెంకటరావు పురపాలక ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. అయితే ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. వైయస్సార్ పార్టీ నేతలు కవ్వించే ప్రయత్నం చేయగా వాటిని జనసేన నేతలు దీటుగా బదులిచ్చారు. ఇదే క్రమంలో ఒక పార్టీ నాయకులు బహిరంగగానే డబ్బులు పంపకాలు మొదలుపెట్టారు. మాకు ఓటు వేయండి మీ చేతిలో 2,500 పెడతామంటూ పలువురు నేతలు ప్రభుత్వ ఉద్యోగులను ప్రలోభాలకు గురి చేశారు. సుమారు 1700 ఓటర్లు ఉండగా వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు మూడు రోజులు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ఉద్యోగులకు గాలం వేసేందుకు రాజకీయ పార్టీలు పదరాని పాటలు పడ్డాయి. ఒక దశలో కొట్లాడుకునే పరిస్థితి రాగా పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి వారిని వారించి పరిస్థితిని చక్కదిద్దారు.